చంద్రబాబుకు న్యాయం జరగాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాజంపేట : టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడు కు విధించిన రిమాండ్ తిరస్కరించబడాలని, చంద్రబాబుకు న్యాయం జరగాలని కోరుతూ టిడిపి పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బుధ వారం రామ్ నగర్ లో గల షిరిడి సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సంజీవ రావు, బాపనయ్య నాయు డు, సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ కౌన్సిల ర్లు గుగ్గిళ్ల చంద్రమౌళి, మనుబోలు వెంకటేష్, రామచంద్రయ్య ఆచారి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ రవికుమార్, ఇడిమడకల కుమార్, పాల ప్రకాష్, టెక్స్టో మల్లిఖార్జున, దియ్యాల వెంకటరమణ, డి.వెంకటేష్, రెడ్డెయ్య నాయుడు, అంజిబాబు, రాజా, నాగముని ఆచారి పాల్గొన్నారు.

యస్‌జిఎఫ్ఐ మండల స్థాయి ఎంపికలు

విశాలాంధ్ర - యర్రగుంట్ల : యర్రగుంట్ల మండల స్థాయి యస్‌జిఎఫ్ఐ టోర్నమెంటు, ఎంపికలను ఈ నెల 15, 16 తేదీలలో రెండు రోజుల పాటు స్థానిక ముద్దనూరు రోడ్డులోని బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతాయని వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.రామాంజ నేయ రెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంటులో పట్టణంలోని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 15వ తేదీన ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్, యోగా అలాగే 16న టెన్నీకాయిట్, అథ్లెటిక్స్ క్రీడలు ఉంటాయన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం .. 15న చలో విజయవాడ

విశాలాంధ్ర - కడప రూరల్ : ఇచ్చిన మాటకు కట్టుబడి డబ్బులన్నీ తిరిగి ఇప్పించకుండా కాల యాపన చేస్తున్న జగన్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈనెల 15వ తేదీన విజయవాడలో అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ సభ నిర్వహిస్తున్నట్లు అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, నాయకులు సుబ్బారావు, రాజగోపాల్, రాజశేఖర్ రెడ్డి, బాబయ్య తదితరులు పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అగ్రిగోల్డ్ బాధితుల కు కరపత్రాలు పంపిణీ చేసి చలో విజయవాడ కార్యక్రమంకు తరలి రావాలని కోరారు. సంవత్సరాల తరబడి దగాబడ్డ అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ తక్షణం పూర్తిస్థాయిలో కట్టిన డిపాజిట్లను తిరిగి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అగ్రిగోల్డ్ ఆస్తులు అన్ని అటాచ్ చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు పోరాటాలు చేస్తున్న పూర్తిస్థాయిలో డిపాజిట్లు చెల్లించకుండా కాలయాపన చేస్తుండటం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ పోరాటం ద్వారా నైనా జగన్ ప్రభుత్వం పూర్తి చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అగ్రిగోల్డ్ బాధితులందరూ 15న విజయవాడకు తరలిరావాలని కోరారు.

ఆయుష్మాన్‌భవ కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం సంతకొవ్వూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం అలాగే గోటూరులోని హెల్త్ వెల్‌నెస్ సెంట రులో బుధవారం ఆయుష్మాన్‌భవ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంత కొవ్వూరు వైద్యాధికారి ముంతాజ్ మాట్లాడుతూ ఈ రెండు ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించే ప్రక్రియలో భాగంగా బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా ప్రారంభించారన్నారు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల కారణంగా ఆసుపత్రులలో చేరిన సందర్భాలల్లో బలహీన వర్గాల ప్రజలకు ఈ పథకం ద్వారా ఆర్థిక రక్షణ అందిస్తుందన్నారు. ఇంటులో 1393 రకాల వైద్య సేవలు రోగులకు ఆసుపత్రిలో ఖర్చు లేకుండా ఉచితంగా చికిత్స అందించే విధంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి రూ.5లక్షల వరకు హెల్త్ కవరేజ్ కలిగిస్తారన్నారు. ఏబీ పీఎమ్‌జేఏవై కింద ఆరోగ్య బీమా లబ్దిదారుల ఆపుపత్రి ఖర్చులు రపజలకు భారం కాకుండా ఈ పథకం లబ్ది చేకూరుస్తుందన్నారు. సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు ముంతాజ్‌తో పాటు వైద్యసిబ్బంది, అలాగే గోటూరులో సర్పంచు పావని, ఆరోగ్య విస్తరణాధికారి సుబ్రమణ్యం, సీహెచ్‌వో శ్రీలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త ఎస్ రమణయ్య, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ పరిశీలన

విశాలాంధ్ర-లింగాల: ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పం టలను ఆర్‌బికె సిబ్బం ది ఈ క్రాప్ బుకింగ్ చేసిన విధానంపై బుధవారం వ్యవసా యశాఖ ఏడీఏ అశోక్‌రెడ్డి, భూసంరక్షణ భూభాగం ఏడీఏ హరితలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని పెద్దకుడాల గ్రామంలో ఇప్పటి వరకు ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతుల వివరాలను పంట పొలాలకు వెళ్లి నిష్పక్షపాతంగా జరిగాయా అన్న అంశంపై వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు సాగు వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ పూర్తిచేయాలని వారు సిబ్బందికి సూచించారు. ఆర్‌బికె సిబ్బంది ఈ క్రాప్ బుకింగ్ గడువు పెంచాలని ఏడీఏలకు విజ్ఞప్తిచేశారు. వారు రైతులతో మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంట వివరాలను ఆర్‌బికె సిబ్బందికి తెలియజేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే రైతు సంక్షేమ పథకాలన్నీ ఈ క్రాప్ డేటా ఆధారంగానే అమలవుతాయన్నారు. కావున రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏవో రమేష్, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్‌లు

విశాలాంధ్ర- నందలూరు :: అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేయడం జరు గుతుందని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ అన్నారు. బుధవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సచివాల యం - 3 లో 10 మందికి కొత్త గా ఫిన్షన్ మంజూ రు కాగా సర్పంచ్ జంబు సూర్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకా లు అందని వారు తమ దృష్టికి తీసుకురావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వక్స్ బోర్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్,అకే పాటి రమేష్ రెడ్డి,ఆకులచలపతి, సచివాలయ వెల్ఫేర్ శారద,వి ఆర్ ఓ రాజు పాల్గొన్నారు.

ప్రత్యర్థులను ఎదుర్కోలేకే చంద్రబాబుపై అక్రమ కేసులు

-రాజకీయ కక్ష్య సాధింపులు సహించేది లేదు- సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతల హెచ్చరిక

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : రాబోయే ఎన్నికల్లో ప్రత్యర్థులను ఎదుర్కోలేకే చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని స్థానిక ప్రెస్ క్లబ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన జరిగిన సిపిఐ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీ ప్రజా సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు బి హరి ప్రసాద్, ఎస్ గోవర్ధన్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్, బీఎస్పీ గురప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ ఖాన్, ఆమ్ ఆద్మీ పార్టీ డాక్టర్ శ్రీనివాసులు, బీసీ మహాసభ అవ్వరు మల్లికార్జున, జనతాదళ్ ప్రతాపరెడ్డి, లోక్ సత్తా కృష్ణ, సి ఆర్ వి ప్రసాద్ రావు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమం పూర్తిగా దెబ్బతింటున్నారు. పట్టమని పదివేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్పలేకపోయారన్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత వలస పోతున్నది అన్నారు. విద్య వైద్యం అంగట్లో సరుకుగా మారిందన్నారు, మహిళలపై దళితులపై దాడులు పెరిగాయి అన్నారు. మరో ఆరు మాసాల్లో రాష్ట్రంలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులను కాజేసి అవినీతికి పాల్పడ్డాడన్న నెపంతో అక్రమ కేసులు బనాయించి, అర్ధరాత్రి అపరాత్రే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం స్వతంత్ర దర్యాప్తు సంస్థలైన సిబిఐ ఈడి లను అడ్డం పెట్టుకొని బిజెపి విధానాలను వ్యతిరేకిచ్చే వారిపై, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉసిగొల్పి అక్రమ కేసులు బనాయించి తద్వారా రాజకీయ లబ్ది పొందాలని ఏ విధంగా ప్రయత్నిస్తుందో బిజెపితో అంట కాగుతున్న వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా రాష్ట్రంలో సీఐడీని అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష కీలక నేతలపై అసలు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే అన్ని వర్గాల్లో జగత్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పై వస్తున్న వ్యతిరేకత, సొంత పార్టీలో నెలకొంటున్న అసంతృప్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రజాస్వామ్యం పూర్తిగా పక్కకు నెట్టి ప్రధాన ప్రతిపక్ష పార్టీ కీలక నేతాలను జైల్లో పెట్టి ఏకపక్షంగా ఎన్నికల్లో అధికారాన్ని చెరపట్టాలని చూస్తున్నారని ఇవేవీ ప్రజల వ్యతిరేకత ముందు జగన్ ఆటలు సాగవున్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్కు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి, ఎంవి సుబ్బారెడ్డి, పి చంద్రశేఖర్, కేసీ బాదుల్లా, సావంత్ సుధాకర్, ఓబయ్య, మునయ్య, రామ్మోహన్ రెడ్డి, సిపిఎం నాయకులు డిఎం ఓబులేసు, సిపిఐ బ్రహ్మం, భాగ్యలక్ష్మి, ఆర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో కొనసాగుతున్న నిరసనలు

టిడిపి అధినేతకు పెరుగుతున్న మద్దతు- దీక్ష శిబిరాలకు అపూర్వ స్పందన- భూపేష్ సారథ్యంలో దీక్షలు

విశాలాంధ్ర - యర్రగుంట్ల : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి రిమాండులో ఉంచడాన్ని నిరసిస్తూ జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆ పార్టీ శ్రేణులు నిరసనల పర్వాన్ని కొనసాగిస్తూనే ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగులోని గాంధీ సర్కిల్ పాత బస్టాండు వద్ద ఆ పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి సారథ్యంలో నిరసన దీక్షలు కొనసాగాయి. బుధవారం జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాలకు చెందిన మాజీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబీకుల అభిమానులు, పెద్ద సంఖ్యలో నల్లబ్యాడ్జీలు ధరించి దీక్షలో పాల్గొన్నారు. గురువారం కొండాపురం మండలం, శుక్రవారం ముద్దనూరు మండలం, శనివారం యర్రగుంట్ల పురపాలికకు చెందిన నాయకులు, కార్యకర్తలు నిరసన దీక్షలలో పాల్గొననున్నారు. వీరు జమ్మలమడుగులోని దీక్షా శిబిరంలోనే పాల్గొననున్నారు. ఆ మేరకు నియోజకవర్గ పార్టీ అధిష్టానం కార్యా చరణ రూపొందించింది. ఆయా రోజుల్లో పార్టీ బాధ్యులు భూపేష్ రెడ్డి పర్యవేక్షణలో దీక్షలు కొనసాగను న్నాయి. ఇప్పటికే ఈ అం శంపై నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండ లాల పరిధిలో నిరసన బైకు ర్యాలీలు, ధర్నా లు, బైఠాయింపులతో పాటు బంద్ కార్యక్ర మాన్ని కూడా చేపట్టారు. ప్రస్తుతం రిలే దీక్షల పర్వం కొనసాగుతోంది. కాగా బుధవా రం శిబిరంలో మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణ రెడ్డి, చదిపిరాళ్ల శివనాథ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణ రెడ్డి, నాయకులు పొట్టిపాడు రామచంద్రా రెడ్డితో పాటు నారాయణ స్వామి, బోరిశెట్టి బాబు, జమ్మలమడుగు, యర్రగుంట్ల, మైలవరం, పెద్దముడియం మండలాలకు చెందిన నాగేశ్వర్ రెడ్డి, మాలేపాడు మోహన్ రెడ్డి, పాపిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు వ్యవహారం ప్రజలలో తీవ్ర చర్చకు దారి తీసి టిడిపి పట్ల సానుకూలత వ్యక్తమవుతోందని పరిశీలకులు భావిస్తున్నారు. నిరసన కార్యక్రమాల విజయవంతా నికి ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యులు యువనేత భూపేష్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

జీవో నెంబర్ 31ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 31ను ప్రవేశపెట్టి వాహనా ల యొక్క త్రైమాసిక టాక్స్ నీ 25 నుంచి 30% పెంచడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ డ్రైవర్స్ విభాగం నగర అధ్యక్షుడు హబీబ్ విమర్శించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమా వేశం నిర్వహించారు. పెంచిన ట్యాక్స్ ను వెంటనే తగ్గించాలని, జీవో నెంబర్ 31ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాల్లో కూడా ఎక్కడా లేనంత విధంగా ఆంధ్రప్రదేశ్లో టాక్స్ లు పెంచడం జరిగిందని విమర్శించారు. ఆ సంక్షేమ పథకం ఈ సంక్షేమ పథకం అని గొప్పలు చెప్పుకునే వైసిపి ప్రభుత్వం వాహనాల టాక్స్ పెంచి వాహన యజమానుల రక్తం తాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కడుతున్న టాక్స్ ని కంటిన్యూ చేసిన ప్రభుత్వాలు సపరేట్ రాష్ట్రమైనప్పుడు తగ్గించాల్సింది పోయి మళ్లీ ఇప్పుడు 25 నుంచి 30% పెంచడం ఏంటని విమర్శించారు. ఇలా పెంచుకుంటూ పోతే లారీలను, మిని బస్సులను, ఐచర్ వాహనాలను నడుపుకునే వాళ్ళ పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తంచేశారు. వైసిపికీ పోయే కాలం దగ్గరకు వచ్చింది కాబట్టే ఇలా వాహన కార్మికులను ఇబ్బంది పెడుతోందన్నారు. ఇప్పటికే టోల్ రేట్స్ పెంచారు, పెట్రోల్ డీజల్ పెంచారనీ ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రోజులు దగ్గర పడ్డాయనీ హెచ్చరించారు. మీడియా సమావే శంలో కార్మిక నాయకులు బాబు, సోహెల్, బ్రహ్మానంద రెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాష, మహమ్మద్ రఫీ, బాలకృష్ణారెడ్డి, నరసారెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

16న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 16వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించను న్నట్లు ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి తెలిపారు. సమావేశంలో ప్రాధాన్యత కలిగిన అంశాలపై చర్చ ఉంటుం దన్నారు. ఉదయం 10.30గంటల ప్రాంతంలో ప్రారంభించనున్న ప్రాధ్యాతనగల సమావేశానికి మండల స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతి నిధులు తప్పని సరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు పులివెందులలో టీడీపీ రిలేదీక్షలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో గురువారం టీడీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి పేర్కొన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఈ కార్యక్ర మం చేపడుతున్నామన్నా రు. గురువారం ప్రారంభిం చనున్న రిలే దీక్షలకు సింహాద్రిపురం మండలంలోని టీడీపీ కుటుంబసభ్యులు హాజరుకావాలన్నారు.

చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లాంటివాడు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లాంటివాడని ఆయనను అక్రమ అరెస్టులు ఏమీ చేయలేవని రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు మేడ విజయ్ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఒంటిమిట్ట మండలం కొత్త మాదారం గ్రామంలోని మాజీ వైస్ సర్పంచ్ భోగా శంకరయ్య నివాసంలో తెలుగుదేశం కార్యకర్తలతో మేడా విజయ శేఖర్ రెడ్డి మర్యాదపూర్వ కలిశాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలుకు పంపాలను కుట్టతోనే లేని స్కామ్ లో తప్పుడు కేసులు ఇదికించారని ఆయన అన్నారు ఇది కేవలం రాజకీయ లో భాగమేనని ఆయన అన్నారు ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడిని అక్రమ్ గారు చేశారని ఆయన మండిపడ్డారు తప్పుడు కేసులు ఎన్ని పెట్టిన సరే చివరికి న్యాయమే గెలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి 18 నెలలు జైల్లో ఉన్నారని, చంద్రబాబు నాయుడు కూడా 18 నెలలు జైలుకు పంపాలని కుట్ల చేశారని ఆయన ఆరోపించారు. కుట్రలో భాగమే సిల్క్ డెవలప్మెంట్ స్కీమ్ లో కుంభకోణం జరిగిందని ఆరోపిస్తున్నారు నిజంగా అవినీతి జరిగి ఉంటే ఎఫ్ఐఆర్లో చంద్రబాబు పేరు మొదట్లో ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో షార్ట్ చిట్ ఎందుకు దాఖలు చేయలేదని ఆయన ప్రశ్నించారు అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అంబాసిడర్ ని ప్రపంచ మేధావులు అంటున్నారు అలాంటి వ్యక్తిని తప్పుడు కేసులు పెట్టి ఇరికించడం ఆయన తీవ్రంగా ఖండించారు. జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ అధికరాములకొచ్చి ప్రజలపై అధిక రేట్లు అధిక కరెంట్ చార్జీలు అధిక బస్సు చార్జీలు పెంచి ప్రజలను ఇలాంటి రాజకీయ నాయకులను దింపే రోజులు దగ్గరపడ్డాయని ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త కష్టపడి తిరిగి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థి లను కక్ష సాధించడమే దృష్టి పెట్టారని ఆయన ఆరోపించారు వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఓటమి తప్పదని తెలిసిపోయిందని దీంతో జగన్మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజంపేట మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఎద్దుల విజయ్ సాగర్, కొత్తమాధవరం మాజీ ఉపసర్పంచ్ బోగా శంకరయ్య, బోగా రాముయాదవ్, సోము నారాయణ, పుత్త శంకరయ్య, ప్రసాద్, ఆలూరు కిషోర్, మేరువ రంగప్ప, మాదా ఓబులేసు, ధనుష్, యానాదయ్య, వెంకట సుబ్బయ్య, తెలుగు దేశం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పన చేయడం చంద్రబాబు చేసిన తప్పా: టీడీపీ

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : కడప టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014లో చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా 2015లో సి మెన్స్ సంస్థ, డిజైన్ టెక్ సంస్థతో ఒప్పందం చేసుకొని రాష్ట్ర వాటా కింద 10 శాతం నిధులు మిగిలిన 90 శాతం సి మెన్స్ సంస్థ చెల్లించేలా ఒప్పందం చేసుకొని స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనికనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా 6 కేంద్రాలలో ఎక్సలెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేసుకొని మరియు 36 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి ట్రైనింగ్‌తో పాటు అవసరమైన సాఫ్ట్వేర్, హార్డ్వేర్‌లను కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సెంటర్లో నాలుగు సంవత్సరాలలో 2.13 లక్షల నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణ ఉపయోగించుకొని దాదాపు లక్ష మంది నిరుద్యోగులు ఉద్యోగా లు సంపాదించడం జరిగినది. ఇది సత్యం. ఇప్పటికీ దానికి సంబంధించిన సాఫ్ట్వేర్ మరియు హార్డ్వేర్ అవే కేంద్రాలలో ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించుకోకుండా నేటి నిరుద్యోగ యువతకు మోసం చేస్తూ వారికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వకుండా రాష్ట్ర యువతకు మంచి చేసిన నాయకుని పై బురదజల్లే కార్యక్రమం చేపడుతూ దానిలో అవినీతి జరిగిందని ఊహాజనితంగా అరెస్టు చేయడం ఎంతో దుర్మార్గమని ఇది ప్రజలందరూ గమనించాలని కోరారు. ఒకవేళ స్కామ్ జరిగి ఉంటే ఆ శాఖ పర్యవేక్షణ అధికారి అజయ్ కల్లాం రెడ్డిని మీద కూడా కేసులు వెయ్యాలి అరెస్టు చేయాలి. వారి మీద కేసులు వేయకుండా కేవలం చంద్రబాబు నాయుడు గారిని కేసులో ఇరికించడమే ముఖ్య లక్ష్యంగా జరగని అవినీతిని జరిగిందని ప్రచారం చేస్తూ నిస్సిగ్గు చర్య అని తెలిపారు. 2015 నుంచి 19 వరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో ట్రైనింగ్ పొందిన యువత మరియు ఉద్యోగాలు సాధించిన యువకులు అందరూ కూడా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను మీడియా సాక్షిగా తీవ్రంగా ఖండించాలని లేదా సెల్ఫీ వీడియో రూపంలో వారు నిరసన తెలియజేయాలని కోరారు. 2019లో అధికారంలో వస్తే మెగా డీఎస్సీ వేస్తానని ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ఇప్పటికీ నాలుగు సంవత్సరమైనా ఒక ఉద్యోగం నోటిఫికేషన్ ఇవ్వని ఈ జగన్ ప్రభుత్వం యువతకు ఉద్యోగం కల్పించినందుకు ఓర్చుకోలేక చంద్రబాబు గారిని అరెస్ట్ చేశారని దీనిలో రాజకీయ కుట్ర దాగి ఉందని అంతేకానీ ఇటువంటి మనీ లాటరీ దీంట్లో జరగలేదని దీన్ని యువకులు నిరుద్యోగులు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 15, 5, 47, 22వ వ డివిజన్ ఇంచార్జ్ కొండా సుబ్బయ్య, బండి జయశంకర్, జనార్దన్ రెడ్డి మరియు శ్రీనివాసులు బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదోని దస్తగిరి పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని తిరుమలకు పాదయాత్ర

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయు డు జైలు నుం చి విడుదల కావాలని ప్రొద్దుటూరు నియోజికవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తిరుమలకు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. బుధవారం వైఎంఆర్ కాలనీలో టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి స్వగృహం నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సంధ ర్భంగా ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఈ ప్రభుత్వం కక్షగట్టి జైలుకు పంపడాన్ని రాష్ట్ర ప్రజలందరు గమనిస్తున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంలో నిధుల దుర్వినియోగం చేశారని ఆనాడు ఎఫ్ఐఆర్‌లో లేని పేరును ఈనాడు ఉద్దేశపూర్వకంగానే చంద్రబాబు పేరును ఇరికిం చి జైలుకుపంపడం ఈ ప్రభుత్వ నిరంకుశ చర్య అని అన్నారు. చంద్రబాబు మచ్చలేని నాయకుడని, అలాగే జైలు నుంచి విడుదల అవుతారని అందుకే తిరుమలకు పాదయాత్ర ప్రారభిస్తున్నానని తెలిపారు. ఈ పాదయాత్రలో వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, జబీవుల్లా, నల్లబోతుల నాగరాజు, తాటి శ్రీనివాసులుయాదవ్ తదితరులు మద్ధతు పలికారు.

ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నర్స న్నపల్లె లో ఉన్న ఎంపీపీ పాఠశా ల, అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగ ఆయన పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలో విధ్యార్ధుల హాజరుపట్టీలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నా గోరుముద్దపై విధ్యార్ధులకు నాణ్యమైన విద్యాభోధన అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆహారం మాత్రమే, గర్భవతులు, బాలింతలకు ఆహారం ద్వారా అందించాలని, ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విధ్యార్ధుల హాజరు రాసుకోవద్దని అన్నారు. గర్భవతులకు 5లీటర్ల పాలు, బియ్యం, కందిపప్పు, నూనె, రాగిపిండి, బెల్లం, అటుకులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామయ్య, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్‌రావు, సచివాలయం కన్వీనర్లు జోగయ్య, వైకాపా నాయకులు పాలరామిరెడ్డి, బండి సుబ్బరాజు, సోమయ్య, సచివాలయం సిబ్బంది, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

రైతులకు ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర-సుండుపల్లి: అన్న మయ్య జిల్లా సుండుపల్లె మం డలం చిన్నగొల్ల పల్లె గ్రామ పం చాయతీలో ప్రభు త్వం సబ్సిడీ ద్వారా ఉలవలు పంపిణీ కార్యక్ర మం సర్పంచ్ జయచంద్ర, వ్యవసాయ అధికారి మన్సూర్ చేపటా రు. సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో ప్రభుత్వం ఉలవలు అందజేయడం సంతోష కరమైన విషయం అని రైతులకు అన్నివిధాలా సహకారాలు అందజేస్తూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతురాజ్యం కోసం కలలుగన్న మహోన్నతమైన వ్యక్తి అని వైఎస్ ఆశయాలను జగన్మోహన్ రెడ్డి నిలబెట్టాడుని సంతృప్తి వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమంలో ఓదివీడు సర్పంచ్ శివరాం,శీతంపేట వైసీపీ నాయకులువెంకట్రామరాజు ,శివ, వేమన బాలయ్య ,రాజన్న యనాదయ్య రైతులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించిన అధికారి ప్రభాకర్‌రావు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని బ్రహ్మం సాగర్ సమీపంలో ఉన్న సాలమ్మ గుడి వద్ద వెనుక నివాసం ఎస్టీ కాలనీకి నీటి సమస్య ఉండటంతో పత్రికల్లో వచ్చిన కథనాలతో స్పం దించిన అధికారులు. బుధవారం ఎస్టీ కాలనీలో పర్యటించిన తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఈ సంధర్భంగా అధికారి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఎంపీడీఓ, సర్పంచ్ ఆదేశాల మేరకు ఎస్టీ కాలనీకి త్రాగునీటి సమస్యలు, వీధి దీపాలు సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. గతంలో చేతిపంపు ద్వారా నీటిని సరఫరా కల్పించామని చేతిపంపు నీరు మురికి రావడంతో వాటిని వాడకపోవడం సోలార్ విద్యుత్‌ద్వారా నీటిని ఉపయోగించుకుంటున్నారని రిపేర్‌కావడంతో అదనంగా మరో కొత్త మోటార్‌ను వేయడం జరిగిందని, సమస్యలను తన సిబ్బంది ద్వారా పరిష్కరించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు బుధవారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. మండల స్థాయిలో రెండు రోజులపాటు నిర్వహించ నున్న ఈ క్రీడా పోటీలను ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ,ఎంపీడీఓ మల్లీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తా యని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వీర నాగిరెడ్డి , మల్లేశ్వరి, వినయ్ బాబు, కృష్ణయ్య,విఆర్డీఎస్ సురేం ద్రరెడ్డి , ప్రధానోపాధ్యాయులు గంగాదేవి పాఠశాల కమిటీ చైర్మన్ ఇర్షాద్ మండల స్థాయి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ వేణుమాధవరాజు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు రవీంద్ర రాజు మదన్మోహన్ రెడ్డి ఉమాదేవి శేఖర్ పార్వతి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : ఇటీవల కడప జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సిద్ధార్థ కౌశల్‌ను కడప నగరా నికి చెందిన ఇంటర్నేష నల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జిల్లా ఎస్పీ నీ స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లందరూ చదువుతో పాటు మంచి క్రమశిక్షణతో మెలగాలని సూ చించారు. ఇంటర్నేష నల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహించిన పలు సేవా కార్యక్ర మాలు ట్రాఫిక్ క్లబ్ వివరాలను తెలుసుకొని చిన్నారులను ఆశీర్వ దించా రు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత ఎం వివేకా నందరెడ్డి, రజియా, లక్ష్మయ్య, ఓబుల్ రెడ్డి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

పకడ్బందీగా జగనన్న సురక్షను నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా, ప్రత్యేక ప్రధాన్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం తాడేపల్లి నుండి "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన వీసీ కి.. కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ లు హాజరయ్యారు. సీఎం విసి ముగిసిన అనంతరం ఆయన అందించిన మార్గదర్శకాల మేరకు వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సంబందిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 30 తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఈనెల 15వ తేదీ నుంచి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లు పంపిణీ చేయాలన్నారు. 16వ తేదీ నుంచి ఏఎన్ఎంలు, సిహెచ్వోలు ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి వారిని వైద్య శిబిరాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, సర్పంచ్ ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించి భాగస్వామ్యం చేయాలన్నారు. క్యాంపు నిర్వహించే గ్రామాలలో ఒక రోజు ముందే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య, అంగన్వాడీ, విద్యాశాఖ, పంచాయతీ రాజ్ తదితర అనుబంధ శాఖల అధికారులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డా. నాగరాజు, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీల్లో ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

విశాలాంధ్ర - కడప : కడప నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్, కమాండ్ కంట్రోల్ సెంటర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపియస్ గారు బుధవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వీడియో వాల్‌ను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు జిల్లా ఎస్.పి సిద్దార్థ కౌశల్ ఐ.పి.ఎస్ పలు సూచనలు చేశారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాలలో డ్రగ్స్, చైల్డ్ మ్యారేజెస్, 'దిశ' యాప్, మహిళలపై జరిగే నేరాలు, ఆన్ లైన్, సైబర్ మోసాలు తదితర విషయాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అపార్ట్మెంట్ లు, షాపుల్లో సి.సి కెమెరాల ప్రాముఖ్యత వివరించి వాటిని అమర్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కడప వన్ టౌన్ సిఐ ఎన్.వి నాగరాజు, కమాండ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఎస్.ఐ మధుసూదన్ రెడ్డి, టూ టౌన్ సి.ఐ సయ్యద్ హాషం ఉన్నారు.

మహిళలకు ఆపన్న హస్తం వన్ స్టాప్ సెంటర్(సఖి)

విశాలాంధ్ర -కడప : ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ ఎస్.కవిత, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారు కడప నగరం రిమ్స్ ఆవరణంలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను(సఖి) విజిట్ చేయడం జరిగినది. ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి. ఒకే చోట అనేక సేవలు కలవు. రిజిస్టర్స్‌ను పరిశీలించడం జరిగినది. వన్ స్టాప్ సెంటర్లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం ,మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం ,తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయి. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు ,యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు , బాల్య వివాహాలు, కిడ్నాప్లు , సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు , వరకట్న మరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు. మహిళలు 181 ఉమెన్ హెల్ప్ లైన్, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, 100 పోలీస్ హెల్ప్ లైన్ మొదలగు టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కలిగి ఉండాలి. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశ్విని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - కడప : వైయస్సార్ రైతు భరోసా పెట్టుబడి సహాయమునకు అర్హత కలిగి ఉన్నటువంటి రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది ని సంప్రదించి అప్లై చేసుకో వలసినదిగా మండల వ్యవసాయ అధికారి ఎస్వీ. సురేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా పెట్టుబడే సహాయము పొందుటకు అర్హతలు. ఇన్కమ్ టాక్స్ కట్టేటువంటి వారు అనర్హులు, గవర్నమెంట్ ఉద్యోగస్తులు అనర్హులు, కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటివరకు సహాయం పొందుతున్న రైతులు తిరిగి అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదు. పాస్బుక్కులు వచ్చిన రైతులు ఆధార్ కార్డు పాస్ పుస్తకం వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవలెను.

బాబుతో నేను నిరాహారదీక్షకు సంఘీబావం

విశాలాంధ్ర-కొండాపురం: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాజకీయ కక్షలో భాగంగ అక్రమంగా అరెస్ట్ చేయడం అనంతరం కోర్ట్ రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో ఉన్న చంద్రబాబు నాయుడకు మద్దతుగా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. బుధవారం పెద్దముడియం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వీరికి మద్దతుగా కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు, ఎనుమలచింతల గ్రామానికి చెందిన నారాయణ స్వామి వారికి సంఘీభావంగా దీక్షలో పాల్గొన్నారు. అదేవిధంగా గురువారం రోజు కొండాపురం మండల పార్టీశ్రేనులు రిలే నిరాహారదీక్ష చేపడతారని నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని పార్టీ ఇంచార్జ్ భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని చెన్నమరాజుపల్లె సమీపంలోని మంజునాథ కాలనీలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్శికోత్సవం సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వరికూటి ఓబుల్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, విగ్రహదాత బాలసుబ్బారెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, సభ్యులు పాలగిరి లక్ష్మిరెడ్డి, పట్నం సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యాలతో చెలగాటం

ఆర్‌టిపిపి నుండి యథేచ్ఛగా ఫ్లైయాష్- నిబంధనలు పాటించని అధికారులు- కాలుష్యపు కోరల్లో పల్లె జనం

విశాలాంధ్ర - యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్‌టిపిపి) నుండి యథేచ్ఛగా వెలువడుతున్న ఫ్లైయాష్ సమీప గ్రామాలపై వెదజల్లబడి ఆయా గ్రామాల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది. ఆర్‌టిపిపి అధికారులు నిబంధనల మేరకు సంబంధిత యంత్రాలను అమర్చుకోని కారణంగా చిమ్నీల ద్వారా ఫ్లైయాష్ బయటకు వస్తోంది. గత కొన్నేళ్లుగా ఈ తంతు కొనసాగుతున్నప్పటికీ దీనిని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకున్న తీసుకున్న పాపాన పోలేదు. తాజాగా గత మంగళవారం జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి పేరుపై పరిశ్రమ సమీప గ్రామాలకు చెందిన రాం ప్రసాద్, కుమార్ రాజ, శివకుమార్, మునిరాజ తదితరులు ఆర్‌టిపిపి చీఫ్ ఇంజనీర్‌కు వినతి పత్రం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇది వరకు కూడా గ్రామీణులు ఫ్లైయాష్ సమస్యపై ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ స్పందన కరువైంది. థర్మల్ కేంద్రాలన్ని కొత్త ప్రమాణాల ప్రకారం కాలుష్య నియంత్రణ పరికరాలను 2017 నాటికి అమర్చాల్సి ఉంది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 2015లో ఈ మేరకు గడువు విధించింది. అయితే ఈ ప్రక్రియ థర్మల్ కేంద్రాలు పట్టించుకోకపోవడంతో గడువును 2022కు పెంచింది. అయినప్పటికీ సదరు యాజమాన్యాలు స్పందించకపోవడం ప్రజల ఆరోగ్యాలపై వారికి ఉన్న చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తోంది. సర్వత్రా వెలువడుతున్న కాలుష్యంలో 30 శాతం మేరకు థర్మల్ కేంద్రాల కాలుష్యమే ఉన్నట్లు ఓ వైపు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా ఆర్‌టిపిపి ఫ్లైయాష్ కారణంగా సమీప గ్రామాలైన కలమల్ల, చిన్నదండ్లూరు, గోపులాపురం, మేకలబాలాయపల్లె, కృష్ణానగర్ తదితర ప్రాంతాల ప్రజలు కాలుష్యపు కోరల్లో చిక్కుకొని అల్లాడుతున్నారు. కాలుష్యంతో శరీరంలోని అవయవాలన్నీ పాగదూరుకుపోతున్నాయని వైద్యరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే పంట పొలాలపై కూడా ఫ్లైయాష్ విష ప్రభావం చూపుతూ పంటల దిగుబడి అంశంలో కష్టదాయకంగా మారింది. ప్రజలు శ్వాసకోశ, చర్మ, గుండె సంబంధిత వ్యాధులతో పాటు మెదడుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు పల్లె జనాలు అంటున్నాయి.

మొద్దు నిద్రలో అధికారులు: పరిస్థితి ఇంత విషమంగా ఉన్నప్పటికీ సంబంధిత ఆర్‌టిపిపి అధికారులలో చలనం లేకపోవడం గమనార్హం. మొద్దు నిద్రలో వారంతా ఏసీ గదులకే పరిమి తం కావడం మినహా సమస్య పరిష్కారా నికి కృషి చేసిన దాఖలాలు లేవన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉత్పత్తిపై ఉన్న ధ్యాస ప్రజారోగ్యాలపై లేకపోవడం ఎంత వరకు సబబో సదరు అధికారులు ఆత్మవిమర్శ చేసుకోవాల్సి ఉంది. ప్రజలు ఓ వైపు తాము రోగాల బారిన పడుతున్నామని, బూడిద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని నినదిస్తున్నప్పటికీ దున్నపోతుపై వర్షం పడినట్లు అన్నచందాన పరిశ్రమ అధికారులు వ్యవహరిస్తుండటం పట్ల గ్రామాల ప్రజల్లో ఆగ్రహావేశాలకు దారితీస్తోంది. ఇదే విషయంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో పాటు అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించే యోచనలో వారున్నారు.

కేసి ఉపకాలువపై కంచె ఏర్పాటు

విశాలాంధ్ర - చెన్నూరు : స్థానిక లక్ష్మీ నగర్, కొత్త గాంధీనగర్ ప్రాంతాల్లోని కేసి ఉపకాలపై బుధవారం సర్పంచ్ కళ్యాణ్, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లోని ప్రజలు ఇళ్లలోని చెత్తాచెదారంతో పాటు వ్యర్థ పదార్థాలు కాలువ లో వేయడంతో కాల్వ పూడిపోయి అపరిశుభ్రం కావడంతో పాటు దిగువ ప్రాంతాలకు సాగు నీరు అందకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. అంతేగాక వ్యర్థాలు కుళ్ళి పోయి దుర్వాసన వెదజల్లుతుండడంతో ఆ రోడ్డున పోయే వాహనదారులు పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యే వారన్నారు .దీంతో ఈ ప్రాంతంలో ఇటీవల జరిగిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి పర్యటించిన సందర్భంలో ఉపకాలవలో వేస్తున్నటువంటి చెత్తాచెదారం వ్యర్థ పదార్థాల గురించి స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో ఆయన వెంటనే స్పందించి ఉపకాలపై కంచ ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికా రులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆయన ఆదేశానుసారం ఈరోజు ఉపకాల వపై కంచ ఏర్పాటు చేశారు . దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర- పులివెందుల: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి వెల్లడించారు. పట్టణ పరిధిలోని మిస్టమ్మ బంగ్లా, బయమ్మతోట సచివాలయాల పరిధిలో బుధవారం ఎంపీ అవినాష్‌రెడ్డి సూచనల మేరకు నిర్వహించిన గడప గడపకు పభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వార్డు, సచివాలయాల ద్వారా అర్హులను గుర్తించి వారికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందజేయడమే సీఎం జగన్ ఉద్దేశమన్నారు., కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, నూర్‌బాషా ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు ఓతూరు రసూల్, కౌన్సిలర్లు సాయిశైలజ, పుష్పావతి, ఖాదర్‌బాషా, పార్నపల్లె కిశోర్, మస్తాన్‌వలి, రవి, బలజి సంఘం అధ్యక్షుడు గూటూరు ప్రసాద్, అంకాలమ్మగుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, కో ఆప్షన్ మెంబరు చంద్రమౌళి, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, వైసీపీ నాయకులు సోపాల వీరా, రాజేష్‌నాయుడు, సంపత్, జయ, హరి, విష్ణు, ప్రశాంత్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైవియు వార్షిక పరీక్షలలో సంస్కరణలు

విశాలాంధ్ర - కడప వై.వి.యు : యోగి వేమన విశ్వవిద్యాలయం వార్షిక పరీక్షల్లో సంస్కరణలు అమలు చేస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన తన చాంబర్లో కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్ రఘునాథ రెడ్డి, రెడ్డి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వరరెడ్డి, అన్ని విభాగాల అధిపతులతో కలిసి బేటి అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు ఒకే చోట నిర్వహించడం కాకుండా, ఆయా శాఖలలో నిర్వహించేలా వికేంద్రీకరణ దిశగా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇకపై ప్రతి డిపార్ట్మెంట్ వారి శాఖలోనే పరీక్షలు నిర్వహించాలన్నారు. సరికొత్త విధానంలో క్వశ్చన్ పేపర్ మేనేజ్మెంట్ సిస్టం అమలు చేస్తున్నామన్నారు. ప్రశ్నాపత్రము ఆన్లైన్లో సంబంధిత హెడ్లకు కొన్ని నిమిషాల ముందు అందుతుందని వాటిని ప్రింట్ చేసి విద్యార్థులకు అందించాల్సి ఉంటుందన్నారు. పరీక్షలు పూర్తి అయిన వారంలోపే ఫలితాలు ఇచ్చేలా మూల్యాంకనం చేయాల్సి ఉంటుందన్నారు. పరీక్షల ప్రారంభం నుంచి ఫలితాలు ప్రకటించే వరకు రెగ్యులర్ అధ్యాపకులు ఎవ్వరు సెలవు తీసుకోకూడదని స్పష్టం చేశారు. క్వశ్చన్ పేపర్ మేనేజ్మెంట్ సిస్టం గురించి ఆచార్య యన్. ఈశ్వర్ రెడ్డి అవగాహన కల్పించారు. సమావేశంలో అన్ని శాఖల అధిపతులు పాల్గొన్నారు.

ఏపీ సెట్ నిర్వహించిన తర్వాతే అధ్యాపక నియామకాలు చేపట్టాలి

విశాలాంధ్ర - కడప రూరల్ : ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలిజిబుల్ టెస్ట్ (ఎపి సెట్) నిర్వహించిన తర్వాతే విశ్వవిద్యాలయాల్లోనీ, ట్రైబల్ ఐటిలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ అధ్యాపకులు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి ద్రవిడ సురేష్ కోరారు. బుధవారం ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్‌కు లేఖ రాశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నాణ్యమైన ఉన్నత శాస్త్ర సాంకేతిక విద్య అందించేందుకు, విద్యా ప్రమాణాలు పెంచి పరిశోధనలలో మంచి ఫలితాలు అందించేందుకు రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో 2635 అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ లు, ప్రొఫెసర్లుతో పాటు త్రిబుల్ ఐటీలో 660 లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు నియామకం చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త నియామకాల్లో విశ్వవిద్యాలయాల్లో, ఐఐఐ టీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్, అధ్యాపకులు 2147 నియామకాలు చేపట్టా మన్నారు. వీటి నియామక పక్రియ మొత్తం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)ద్వారా చేపట్టనుంది. ఈ ఉద్యోగాలకు విద్యా అర్హత పోస్ట్ గ్రాడ్యు యేట్ (పిజీ) తో పాటు పీహెచ్డీ లేదా యూజీసీ నెట్, సిఎస్ఐఆర్ నెట్, ఏపీ సెట్‌ల ను అర్హతగా ఉన్నది అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబుల్ టెస్ట్ (ఎపి సెట్) నోటిఫికేషన్ 2021లో ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఇవ్వలేదు యూజీసీ నెట్ సిఎస్ఐఆర్ నెట్ ప్రతి సంవత్సరం నోటిఫికేషన్ ఇస్తూ ఉన్నారు. కానీ ఏపి సెట్ ప్రతి సంవత్సరం క్రమంగా నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఈ రెండు సంవత్సరాల కాలంలో అనేకమంది పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసుకున్నారు. వీరికీ పై అర్హతలు లేకపోవడం వలన వీరు నష్టపోవాల్సి వస్తుంది. కావున ఏపీ సెట్ 2023 నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహించిన తరువాత విశ్వవిద్యాలయాల, ట్రిబుల్ ఐటీ అధ్యాపక ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు.

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం: టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికమని ఆ పార్టీ మండల కన్వీనరు రామ మునిరెడ్డి విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయం లో ఆయన రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్‌డెవలప్‌మెంటు కేసుటో సంబంధం ఉన్న అధికారులను పక్కనబెట్టి సంబంధం లేని చంద్రబాబును రిమాండ్‌కు పంపడం దుర్మార్గమన్నారు. ఇదంతా జగన్ కక్షపూరిత చర్య అని లోకానికంతటికీ అర్థమైందన్నారు. అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ఐ కేంద్రం జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. చంద్రబాబు చేపట్టిన బాబు షూరిటీ అలాగే లోకేష్ చేపట్టిన యువగళం కార్యక్రమాలకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే జగన్ ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమ కేసులతో టీడీపీని భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని ఆ పప్పులేమీ ఉడకవమన్నారు. జగన్‌కు బుద్ధి చెప్పే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని వెల్లడించారు. వ్యవస్థలను మేనేజ్ చేయడం మినహా జగన్ మరేమీతెలిదని, అందుకే రాష్ట్రం రావణకాష్టంలా తగలబడుతోందని పేర్కొన్నారు. సీఎం నియంత పాలనను దీటుగా ఎదుర్కొంటామని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేదిలేదన్నారు. ఇవే జగన్‌కు చివరిరోజులని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్, టీడీపీ నాయకులు నిమ్మకాలయ దర్బార్, డివి సుబ్బారెడ్డి, మహ్మద్ ఇనయతుల్లా, దక్కా రమేష్, వీరభద్ర, రామాంజనేయరెడ్డి, వెంకటయ్య, పాపిరెడ్డి, రెడ్డెయ్య, మడక శ్రీనివాసులు, వేమనారాయణ, ఆదినారాయణ, చెంద్రాయుడు, బాలకృష్ణారెడ్డి, యుగంధర్, వెల్లిండ్ బాషా, గోపీనాథ్‌రెడ్డి, పోతిరెడ్డి చిన్న నరసింహులు, శివ, గోగుల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

టూరిజమ్ ఎక్సలెన్స్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము పర్యాటకశాఖ ద్వారా ప్రకటించే ఎక్సలెన్స్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైఎస్ఆర్ జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎస్. మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు మరియు పర్యాటక రంగంలో విశిష్ట సేవలు అందించిన వారికి గుర్తింపుగా వీటిని ప్రధానం చేస్తారన్నారు. ఏపీ టూరిజం వెబ్సైట్ aptourism.gov.in నుంచి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసిన దరఖాస్తులను అనుబంధ ప్రతులతో జతచేసి ఈ నెల 19వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు స్వయంగా కానీ, పోస్టు ద్వారా కానీ విజయవాడ ఆటోనగర్ లోని స్టాలిన్ కార్పొరేట్ 5వ అంతస్తులో ఉన్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్ర కార్యాలయముకు చేరే విధంగా పంపాలన్నారు. అర్హత మరియు సరైన ప్రమాణాలు కలిగిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అవార్డులు సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం రోజున నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో అందజేస్తారని ఆయన తెలియజేశారు.

ఆర్‌డిటి కిట్లు పంపిణీ

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల సబ్‌యూనిట్ పరిధిలోని తాళ్లపల్లె, నల్లపురెడ్డిపల్లి, కోవరంగుట్టపల్లె, తొండూరు, సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు పులివెం దుల పట్టణంలోని నగరిగుట్ల, బాకరాపురం అర్బన్ హెల్త్ సెంటర్లకు బుధవారం ఆర్‌డిటి (రక్తపరీక్షలు చేసే పరికరాలు)కిట్లను పంపిణీ చేసినట్లు మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు పులివెందుల సబ్‌యూనిట్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కిట్లను అందజేశామన్నారు. దోమల నివారణకు అలాగే పైపనోత్రిన్ లార్వా నివారణ అబేట్, బిటిఐ జ్వరాలు వచ్చిన వారికి అదే విధంగా మలేరియా రక్తపరీక్షలు చేయడం కోసం ఈ కిట్లు ఉపయోగిస్తారన్నారు. ఈ కిట్లతో పాటు పారాసిటమాల్ మాత్రలను కూడా పంపిణీ చేశామన్నారు. మలేరియా జ్వర లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ఆశా కార్యకర్తలు రక్తపరీక్షలు చేస్తారని తెలిపారు. ఇక డెంగ్యూ జ్వరానికి సంబంధించిన కిట్లు ప్రతి ఎంఎల్‌హెచ్‌సి వద్ద అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. డెంగ్యూ జ్వరాలకు సంబంధించి పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహిస్తారని, అలాగే మలేరియా జ్వరాలకు సంబంధించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమమంలో ఆరోగ్య కార్యకర్త భాస్కర్ పాల్గొన్నారు.

వైవీయూలో ఉర్దూ డిపార్ట్‌మెంటును క్రమబద్దీకరించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్సార్ జిల్లా యోగి వేమన విశ్వ విద్యాలయం (వైవీయూ)లో ఉర్దూడిపార్ట్‌మెంటును క్రమబద్దీక రించాలని చేయాలని కోరుతూ బుధవారం వైస్ చాన్సులర్ చింతా సుధాకర్‌కు మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు నజీర్‌అహ్మద్‌లు విన్నవించారు. ఆ మేరకు వారు సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లోనే ఉర్దూడిపార్ట్‌మెంటు ఏర్పాటు చేసినప్పటికీ సెల్ఫ్ సపోర్టింగ్ విభాగంగానే ఉందని, రెగ్యులర్ డిపార్ట్‌మెంటుకాలేదన్నారు. ఉర్దూ పీజీ విద్యార్థులకు పిహెచ్‌డి అవకాశం లేదన్నారు. కాబట్టి ఉర్దూ డిపార్ట్‌మెంటును క్రమబద్దీకరించి ఇందులో ప్రొఫెసర్, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసరుల, నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, జూనియర్ అసిస్టెంటు, అటెండరు పోస్టులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో కోరారు. ఇందుకు వైస్ చాన్సులర్ సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు అరివుల్లా, అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, వినయ్ తదితరులు ఉన్నారు.

నూతన పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె సచివాలయం- 3లో బుధవారం సర్పంచ్ రామ య్య ఆధ్వర్యంలో నూతన వివిధ రకాల పెన్షన్లను ఎంపీపీ వీరనా రాయణరెడ్డి చేతులమీదుగా పంపిణి చేశారు. సోమిరెడ్డిపల్లె సచివాలయం-2లో 18మందికి, టౌన్ పరిధిలోని సచివాలయం-1లో 25మందికి పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నూతన పెన్షణ్ విధానాన్ని అర్హులైన ప్రతి పెన్షన్ విధానాన్ని అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాలలో 28, 26లక్షల మందికిపైగా కొత్త పెన్షన్లను వివిధ రకాల పెన్షన్లు అందించడం జరిగిందని అన్నారు. బి.మఠం మండలానికి మొత్తం 300 నూతన పెన్షన్లు మంజూరుఅయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌రావు, రామజ్యోతి, వైకాపా నాయకులు పాలరామిరెడ్డి, సచివాలయం కన్వీనర్లు జోగయ్య, నాగార్జుననాయుడు, గురవయ్య, బండి సుబ్బరాయుడు. సోమయ్య, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ రిమాండ్‌కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పట్టణంలోని శివాలయం సెంటర్‌లో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో పలువురు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతుందని, అది చూసి ఓర్వలేకనే ప్రభుత్వం ఒక అభద్రతా బావంతోనే ఈ అక్రమ కేసు పెట్టార న్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డదారుల్లో చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డితో పాటు పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ అరుణాచలస్వామి దేవాలయం
గుర్రాలచింతపల్లి(గ్రా), పెండ్లిమర్రి (మం)
కడప జిల్లా

e-Procurement Tender

NIT No. TTD - 78022(31)/160/2023 - HDPP Dt. 07.08.2023

మిగిలిన దేవాలయ నిర్మాణము మరియు ప్రహరీగోడ నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు
ధర్మకర్త

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

జగనన్న ఆరోగ్య సురక్షలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాల్లో జిల్లాలోని సిడిపివోలు మరియు సూపర్వైజర్లతో ఐసిడిఎస్ కార్యక్రమాల అమలుపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్డిజి గోల్స్, అనీమియా, అండర్ వెయిట్, స్టైంటెడ్ చిల్డ్రన్, అనిమిక్ మహిళలు, టేక్ హోమ్ రేషన్, ఆధార్ సీడింగ్, అంగన్వాడి బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ మరియు ఐసిడిఎస్ శాఖకు సంబంధించి అమలవుతున్న కార్యక్రమా లను కలెక్టరు సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడ ుతూ జిల్లాలో వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు చేయనున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేకు అంగన్వాడి సూపర్వైజర్లు, సిడిపిఓలు పూర్తిగా సహకరించాలన్నారు. ఇంటింటి సర్వేలో అనీమియా, స్టైంటెడ్ చిల్డ్రన్, అండర్ వెయిట్, ప్రెగ్నెంట్ ఉమెన్ లను సచివాలయం వారీగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అధికారులు తగిన విధంగా పర్యవేక్షణ

చేయాలని చెప్పారు. ముఖ్యంగా అనిమిక్ చిల్డ్రన్, గర్భవతులకు టేక్ హోమ్ రేషన్ వందశాతం అందజేయడానికి సూపర్వైజర్లు కృషి చేయాల న్నారు. ఎవరైనా ఒక అంగన్వాడీ పరిధి నుంచి మరొక అంగన్వాడీ పరిధిలోకి మైగ్రేట్ అయి ఉంటే అలాంటి వారికి మైగ్రేట్ అయిన ప్రాంతం అంగ న్వాడీలో టేక్ హోమ్ రేషన్ అందించాలన్నారు. అంగన్వాడీలలో ఆధార్ సీడింగ్ లక్ష్యాలను సాధించాలని చెప్పారు. అంగన్వాడి భవనాల నిర్మాణం మరియు ఇతర పథకాల అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ అధికారి ఎం. ధనలక్ష్మి, పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-నందలూరు :: పాఠశాల స్థాయి నుండే ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపట్ల ఆసక్తి చూపి క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నందలూరు ఎంఈఓ లంకాయ గారి నాగయ్య కోరారు. బుధవారం స్థానిక నందలూరు హైస్కూల్ లో జరిగిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్.ఎం నారపునేని శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్. కృష్ణయ్య ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, త్రో బాల్, ఖోఖో, టెన్నికాయిట్, యోగా, బ్యాడ్మింటన్, తదితర గేమ్స్ లో విద్యార్థుల కు పోటీలు నిర్వహించారు. గురువారం కూడా ఈ పోటీలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పల్లె హై స్కూల్ హెచ్.ఎం సి. జయ లలిత కుమారి నందలూర్ హై స్కూల్ ఇంచార్జి షేక్ రౌఫ్ బాష, వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వనాథ్, గౌరి,సుష్మిత,గణేష్, సునీత, సరిత, రత్న, జగన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ బాబుకు ఘనంగా సత్కారం

విశాలాంధ్ర-నందలూరు :: టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేస్తూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున రాయచోటి లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారం అందుకున్న పొలంకి గణేష్ బాబును ఎంఈఓ నాగయ్య, నందలూరు. నాగిరెడ్డి పల్లె జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, లలిత జయకుమారి, మండలం వ్యాయమ ఉపాధ్యాయులు బుధవారం నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ జిల్లా నాయకులు రౌఫ్ భాష వ్యాయామ ఉపాధ్యాయులు సుస్మిత, గౌరీ, విశ్వనాథ్, సునీత, సరిత, జగన్, రత్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు పీలేరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: ప్రజా సేవకుడు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి నని జెపిసి అధ్యక్షుడు హనీఫ్ పేర్కొన్నారు. కలికిరి పట్టణంలో యువకుడు హనీఫ్ ఆధ్వ ర్యంలో భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నల్లారి తిమ్మారెడ్డి, చింతల రమేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి,జేపీసీ అధ్యక్షుడు హనీఫ్, ఎంపీ టీసీ భోగేష్, చీకట్ పల్లి సర్పంచ్ సురేందర్ పాల్గొన్నారు.

వీఆర్వో హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ప్రకాష్ నగర్ లో గత మూడు రోజుల క్రితం వీఆర్వో ను హత్య చేసిన అయన భార్యతో సహా ఆమె ప్రియుడు, అతని స్నేహితుడు ను రాయచోటి పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు బుధవారం రాయచోటి డియస్పి కార్యాలయంలో వీఆర్వో హతకేసులో భార్య నందిని, ప్రియుడు చిన్నప రెడ్డి, అతనికి సహకరించిన సురేంద్రారెడ్డి లను మీడియా ముందు డియస్పి మహబూబ్ బాషా సమక్షంలో సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ నరసింహారెడ్డి లు హాజరు పెట్టారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు

విశాలాంధ్ర-రాయచోటి: ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి పేర్కొన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినికి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు బుధవారం సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయిని సరస్వతి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వెంకటరామరాజు, రామయ్య లను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తమ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయిలో ,జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు.

చంద్రబాబునాయుడు అరెస్టు తీరు అప్రజాస్వామికం

ప్రజాస్వామ్య పరిరక్షణ తక్షణ కర్తవ్యం- అందరూ భాగస్వాములు కావాలి: సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు

విశాలాంధ్ర-పీలేరు: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ను స్కిల్ డెవలప్మెంట్ కేసులో సిఐడి అరెస్టు చేసిన తీరు పూర్తిగా అప్రజాస్వామికం ప్రజాస్వామ్య పరిరక్షణకు బలమైన ప్రజాఉద్యమం రావాల్సిన అవసరం ఉందని, ఈ ఉద్యమంలో అందరూ భాగ స్వాము లు కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసిన తీరును ఖండిస్తూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నేతలు, ప్రజాఉద్యమాలపై పోలీసుల అణచివేత చర్యలను నిరసిస్తూ బుధవారం పీలేరు సీపీఐ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారుఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ పోలీసులను అడ్డుపెట్టు కొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంఘాలు నాయకులను, ప్రతిపక్ష పార్టీల నేతలను అక్ర మంగా అరెస్టు చేయటాన్ని ఖండించారు. చలో అసెంబ్లీకి పిలుపునిస్తే నాయకులను బస్టాండ్, రైల్వేస్టేషన్లలోనే అడ్డుకుంటున్నారని, గృహనిర్బంధాలు నిత్యకృత్యమ య్యాయని విమర్శించారు. ఏ సంఘానికైనా, ఏ రాజకీయ పార్టీకైనా నిరసన తెలిపే హక్కు ఉందని ఆయన స్పష్టంచేశారు. అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమమే చేయకూడదన టం పాలకుల నిరంకుశత్వానికి నిదర్శనమని రామకృష్ణ విమర్శించారు.టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బాబు రెడ్డి మాట్లాడుతూ కక్ష సాధింపే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోందని ఆరోపించారు. తప్పు చేస్తే ఏసీబీ, విజిలెన్స్, సీఐడీతో విచారణ చేయించవచ్చుని, కానీ దురుద్దేశంతో అక్రమ అరెస్టులకు పాల్పడ టం ఘోరమని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలుపుతున్న తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై కేసులు బనాయించడం రాజ్యాంగ హక్కులను కాలరాయటమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక వ్యక్తికో, పార్టీకో చెందిన విషయం కాదని, ప్రజాస్వామ్యానికి వచ్చిన ముప్పుగా గుర్తించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో ప్రతిపక్షాలు లేకుండా చేయాలని ఆలోచన చేస్తున్నాడని ప్రజలు కార్మికులు రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సభలు సమావేశాలు ఆందోళనలు చేయకూడదని పోలీసుల చేత అణిచివేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.నిరసనలు తెలిపే హక్కు పౌరులకు రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాలరాసే హక్కును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పోలీసులకు ఎవరు ఇచ్చారని ఆయయ మండిపడ్డారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడానికి ప్రతి పౌరుడు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి,డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,జనసేనా పార్టీ నాయకులు పవన్, తెలుగు దేశం పార్టీ నాయకులు రమణా రెడ్డి,జాండ్ల బాబ్జి రెడ్డి,జయచంద్ర రెడ్డి, మహబూబ్ షరీఫ్,హేమంత కుమార్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, నాగేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారురెడ్డి,వార్డ్ నెంబర్ అజయ్, వార్డ్ నెంబర్ ఖాదర్ బాషా, విశ్వనాథ్, కాకర్ల పద్మజ, సుబహన్, జోహార్,ఇస్టియాక్ అహమద్,క్షమాన్న, రత్నశేఖర్ రెడ్డి, షాహిర్ కుమార్ , మల్లికార్జునలు పాల్గొన్నారు.

అట్టహాసంగా మదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట : వైసీపీ నాయకుడు గాలివీటి విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) జన్మదిన వేడుకలను బుధవారం పట్టణ కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థల్లో సినీ డైరెక్టర్ శివమణి రెడ్డి, కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ, రఘు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని పరిశీలించి రక్తదానం చేసిన యువతకు పండ్లు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలవాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాన్ని, కానుకలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైసీపీ యువ నాయకు లు మదన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాజంపేటలో ఘనంగా నిర్వహిం చడం జరుగుతుందన్నారు. వినాయక చవితి పండుగ కంటే ఆయన పుట్టిన రోజే మాకు నిజమైన పండుగని అభిమానాన్ని చాటుకున్నారు. అంతకుముునుపు రక్త దాన శిబిరాన్ని, అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు. రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం మదన్ రెడ్డి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుం దన్నారు. రానున్న ఎన్నికల్లో ఆయనను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే వైష్ణవి డిగ్రీ కళాశాలలో యూనివర్సిటీ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన హర్షినికి మదన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యా సంస్థ వ్యవస్థాపకులు పోలా వెంకటరమణారెడ్డి, సాయి భరత్ రెడ్డి, సునీల్, సుమన్ రాజు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు బంజరు భూములు ఇవ్వాలి ఎసిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజక వర్గంలోని అర్హులైన పేదలకు బంజరు భూములు ఇవ్వాలని సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ, చిట్వేల్ మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య, పెనగలూరు మండల కార్యదర్శి జి.ఆదినారాయణ తదితరులు అయా తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కేశం ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయా మండలాల పరిధిలో అనేక మంది భూమి లేని నిరుపేదలు ఉన్నారన్నారు. 8 విడత అసైన్మెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి వారికి అందరికీ ఒక్కొక్కరికి 2 ఎకరాల చొప్పున బంజరు భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక మార్లు సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి బంజరు భూములు ఇవ్వక పోతే బంజరు భూములలో ఎర్ర జెండాలు నాటి మేమే పేదలకు పంచుతామన్నారు.అక్రమ కేసులకు బయపడం అని హెచ్చరించారు. అధికారులు కూడా పేదలకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇంతవరకు ఉలుకు లేదు,పలుకు లేదన్నారు.నిరుపేదలకు అండగా నిలబడి తాహశీల్దారు కార్యాలయాలను దిగ్బంధం చేస్తామన్నారు.డిహెచ్ పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు,గోపాల్,దుర్గ, లక్ష్మీదేవి,రాధమ్మ,లక్ష్మమ్మ తదితరులు నిరసన కార్యక్రమం లో పాల్గొని అయా మండలాల తహశీల్దార్లు కు వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

మదనపల్లెలో మణిపాల్ లాంటి వైద్యం

విశాలాంధ్ర -మదనపల్లి : అత్యాధునిక పరికరాలతో కొత్త టెక్నాలజీలతో మణిపాల్ వైద్యులు గుండెకు మరియు మోకాళ్ళకు చికిత్స అందుబాటులోకి మదనపల్లిలో రానున్నాయని బుధవారం ప్రెస్ క్లబ్ లో బెంగళూరు మణిపాల్ హాస్పిటల్ డాక్టర్ నాగ శ్రీనివాస్ డాక్టర్ శివారెడ్డి తెలియపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక పరంగా కొత్త సురక్షితమైన అభివృద్ధి గురించి తెలిపారు. నేడు ఎక్కువ మందికి గుండె సంబంధించిన వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని ప్రస్తుత తాధునిక టెక్నాలజీతో ఇంట్రా కోరోనరీ ఫిజియాలజీ రావడంతో గుండెకు సంబంధించిన నాళాలు సంకోచితం అయ్యే నిజమైన ప్రాముఖ్యతను కచ్చితంగా అంచనా వేయగలమని తద్వారా అనవసరంగా సెంట్లు వేయడం లేదా బైపాస్ సర్జరీలకు సూచించడానికి నివారించవచ్చునని తెలిపారు. మోకాళ్ళ సస్త్ర చికిత్స రంగంలో పురోగతి పాక్షిక మోకాలి మార్పిడి విధానంపై తెలిపారు. మోకాలు దెబ్బతిన్న భాగాన్ని పరిష్కరించడంపై దృష్టి పెడతామన్నారు సమతుల్యమైన ఆహారంతో పాటు సరైన పోషకాహారం కీళ్ల ఆరోగ్యానికి తోడ్పడతాయని సూచించారు.

జగన్ ఎత్తుగడలను ధైర్యంగా ఎదుర్కోంటాం: టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఆరాచక ముఖ్య మంత్రి జగన్ రెడ్డి ఎత్తుగడలను ధైర్యంగా ఎదుర్కోం టాం బయపడం అని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు హెచ్చరించారు.టిడిపి ప్రధాన కార్యాలయం ఎదుట బుధ వారం ఉదయం బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలేనిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి మార్గంలో ఇంటింటికి వెళ్లి జరిగిన ఆన్యాయం గురించి ప్రజలకు వివరిస్తామన్నారు.మచ్చలేని మా అధినేత పై అక్రమ కేసు బనాయించి జైలుపాలు చేసి,రూ వేలకోట్ల రూపాయలు దోచుకుని సిబిఐ, ఈడి కేసుల్లో ఏ-1 నిందితుడుగా ఉన్న జగన్,మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఏ-8 నిందుతుడు అవినాష్ రెడ్డి స్వేచ్ఛగా బయట తిరుగుతున్నా సిబిఐ ఈడి అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అని తీవ్రంగా విరుచుకుపడ్డారు. టిడిపి నాయకుల నివాసాల వద్ద, కార్యాలయా ల వద్ద పోలీసులు మోహరించిన మా నాయకుడు బయటికి వచ్చేంతవరకు ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. మురళిధర్ గౌడ్, నీలకంఠ య్య, నాగరాజు, రమేష్ బాబు, జయప్రకాష్,మణి,హెమ్ రాజ్, శిద్దేశ్వర, ఈశ్వరయ్య, శివకుమార్, వెంకటేశ్వర రాజు, సుబ్బరాయుడు,శంకరయ్య, రమణ, ఇందిరమ్మ, అనితదీప్తి, మెహతా బేగం, సునీత, చంద్రశేఖర్, వెంకటరామరాజు, సుకుమార్ రెడ్డి, గిరినాయుడు, సుబ్బరాఘవులు, మధు, రామచంద్రనాయుడు ,శివయ్య,చిన్న, జయచంద్ర, శశివర్ధన్, రాజశేఖర్ తదితరులు రిలేనిరాహారదీక్షలలో పాల్గొన్నారు.

వైసీపీ ఐటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా రమేష్ రెడ్డి తాతిరెడ్డి:

విశాలాంధ్ర - గాలివీడు : వైస్సార్సీపీ ఐటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా రమేష్ రెడ్డి తాతిరెడ్డి ని నియమించారు. బుధవారం వైస్సార్సీపీ ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు పోశంరెడ్డి సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ ఐటీ వింగ్ రాష్ట్ర కమిటీని ప్రకటించారు. అందులో ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా రమేష్ రెడ్డి తాతి రెడ్డిని ప్రకటించారు. రమేష్ రెడ్డి గత 12 సంవత్సరాలుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వీరాభిమాని, అలాగే వైస్సార్సీపీ ఆవిర్భావం నుండి పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ అభ్యర్థుల విజయానికి, పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేశారు. 2019 ఎలక్షన్స్లో భాగంగా 6 జిల్లాల్లో ఉమ్మడి రాయలసీమ, నెల్లూరు, ప్రకాశంలో దాదాపు అన్ని నియోజక వర్గాల్లో ఇంటి ఇంటికి తిరిగి నవరత్నాలు గురించి వివరించారు. తిరుపతి బై ఎలక్షన్లలో భాగంగా పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మానిటరింగ్ టీమ్ మెంబర్గా పని చేయడం జరిగింది. ఈయన స్వగ్రామం గాలివీడు మండలం బురుజుపల్లి -1 గ్రామానికి చెందిన రమేష్ రెడ్డి విశేష సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం అతనికి ఐటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన పదవికి న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో వైస్సార్సీపీ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన పార్టీ అనుబంధ విభాగాల కో ఆర్డినేటర్ విజయసాయి రెడ్డికి , రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డికి,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి శాసన సభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డికి, వైస్సార్సీపీ ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పోశంరెడ్డి సునీల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆపద్బాంధవుడు పీలేరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: ప్రజల మనిషి మంచి మనిషి జనం మెచ్చిన నేత పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి అని మాజీ ఎమ్మెల్యే జీవి శ్రీనాథ్ రెడ్డిమరియు తనయుడు రాకేష్ రెడ్డి మరియు వైసీపీ నాయకుడు పీలేరు రెండవ సచివాలయం కన్వీనర్ సునీల్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు చింతల రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వేలాది మందికి మరియు నిరుపేద వారికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ ప్రజలు ఏదైనా సమస్యను తీసుకున్న వెళితే సున్నితంగా పరిశీలించి తక్షణమే వారికి తోడ్పాటును అందించి సమస్యను పరిష్కరించగలిగే ఏకైక వ్యక్తి పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి అని వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమం లో పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా, ఎంపీ పి ఆర్ ఓ ఉదయ్ కుమార్,పీలేరు వైసీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య ఏపీ టూరిజం శాఖ సభ్యులు షాకీర్, మునీర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర- రాజంపేట : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు కు నిరసనగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి బత్యాల చెంగలరాయుడు ఆధ్వ ర్యంలో బుధవారం ఆర్ ఎస్ రోడ్డులో గల శ్రీ చైతన్య పాఠశాల పక్కన టీడీపీ శ్రేణులు రిలే నిరా హార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భం గా బత్యాల మాట్లాడుతూ మచ్చ లేని తమ నాయకుడు చంద్రబాబు పై అక్రమ కేసు బనాయించి రిమాం డుకు పంపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేకమంది యువత శిక్షణ పొంది ఉపాధి పొందారని, నిరాధార ఆరోపణలు నుండి బాబు త్వరలోనే మచ్చలేని నాయకుడిగా తిరిగి బయటకొస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, మండల రూరల్ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, మహిళా నాయకురాలు అనసూయమ్మ, పత్తిపాటి కుసుమకుమారి, జ్యోతి శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ఆరోగ్య సేవలు

విశాలాంధ్ర - రామాపురం: ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంతో ప్రజల్లో దగ్గర ఆరోగ్య సేవలో అందే విదంగా దేశంలోనే మన రాష్ట్రం నిలిచిందనే మాజీ ఎంపీపీ వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్య క్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ఇప్పుడు లేనివిధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న బడి పిల్లలు కోసం అమ్మ ఒడి విద్యార్థి దీవెన ప్రజా ఆరోగ్యం కోసం జగనన్న సురక్ష పథకం పేద మహిళలకు జగనన్న చేయూత లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం గ్రామాల్లోనే విలేజ్ క్లినిక్ ఏర్పరిచి డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కే.విశ్వనాథరెడ్డి, మండల ప్రత్యేక అధికారి సృజన, ఎంపీడీవోయి హైదర్ వలీ, మండల వైద్యాధికారి విజయ కుమార్, తాసిల్దార్ అరవింద్ కిషోర్, సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచులు అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి, వెంకటరెడ్డి, ముంగర సుబ్బయ్య ఆంజనేయులు సచివాల సిబ్బంది వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -రామసముద్రం: ప్రజల సంక్షేమమే దేంగా తమ ప్రభుత్వం పని చేస్తుం దని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాషా పేర్కొన్నారు బుధవారం మండలంలోని మాలేనత్తం గ్రామంలో రైతులకు సబ్సిడీపై ఉలవలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడారు రైతు సంక్షేమం ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నారని చెప్పారు ఎక్కడ ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి డిబిటి ద్వారా నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైకాపా ను ఆదరించి తిరిగి అధికారం ఇవ్వాలని కోరారు కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి జడ్పిటిసి రామచంద్రారెడ్డి ఏడి దీక్షకుమారి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి అన్నమయ్య జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణారెడ్డి ఎంపీడీవో నారాయణస్వామి తహసిల్దార్ దైవరాజన్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు కన్వీనర్ భాస్కర్ గౌడ్ వైస్ ఎంపీపీలు వెంకటరమణారెడ్డి గంగాధర్ నాయుడు ఏవో మోహన్ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

గుర్రంకొండలో చింతల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- మదనపల్లి: పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుక లు గుర్రంకొండలో చింతల అభిమాను లు ఘనంగా నిర్వహించారు బుధవారం వికలాంగుల పాఠశాలకి చేరుకున్న ఆర్బికే చైర్మన్ జయచంద్రారెడ్డి మండల ప్రత్యేక ఆహ్వానితుడు అప్పల జడ్పీటిసి ముక్తియార్ సమ్రీన్ వికలాంగ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఎల్లవేళలా ప్రజల సేవ అందించే నాయకుడు నిరంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించే మహోన్నత వ్యక్తి చింతల రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు చేసుకోవడం గర్వంగా ఉందన్నారు కార్యక్రమంలో హౌస్ ఫర్ చైర్మన్ నక్క గోపి. వైఎస్ఆర్సిపి నాయకులు మునీర్ అహ్మద్ నల్లకాసుల శేఖర్ మధు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ రావాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గాలివీడు : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని టీడీపీ నాయకులు గాలివీటి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. టీడీపీ నాయకులు మా ట్లాడు తూ నిరా ధార ఆరోపణలతో కక్ష గట్టి తమ నాయ కునిపై అక్రమ కేసులు బనాయిం చి జైల్లో వుంచా రని ఆరో పించా రు. టీడీపీ నాయ కులు, కార్య కర్త లు, అభిమా నులు పాల్గొని గంగమ్మ ఆలయం లో 101టెంకా యలు కొట్టి మొ క్కులు చెల్లించుకున్నారు

పాస్ పోర్ట్ పోయినది

అన్నమయ్య (జిల్లా), రాజంపేట మండలం, బ్రాహ్మణపల్లి (విలేజ్) డోర్ నెంబర్ 1/211, లో నివాసం ఉన్నటువంటి కొమ్మి చైతన్య తండ్రి కొమ్మి వెంకటేశ్వర్లు అయిన నేను బ్రాహ్మణపల్లి ఇంటి నుండి రాజంపేట బస్టాండ్ కు వెళ్లి పాస్ పోర్ట్ జిరాక్స్ చేసుకొని ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళు తుండగా బస్టాండ్ సర్కిల్ సమీపంలోని మార్గమధ్యం లో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికిన నా ఒరిజినల్ పాస్ పోర్ట్ దొరకలేదు. నా పాస్పోర్ట్ నెంబర్ : U7794575. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగలరని మనవి.ఫోన్ నెంబర్ 8897702295.

అన్నమయ్య జిల్లా ఒకటవ మహాసభలను జయప్రదం చేయండి

- బికేయంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప పిలుపు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా ఒకటవ మహాసభలు ఈనెల 17, 18న రైల్వే కోడూరు పట్టణంలో ఘనంగా భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయని స్థానిక రాయచోటి సిపిఐ కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నలుమూలల నుంచి వ్యవసాయ కూలీలు దళితులు గిరిజనులు మైనార్టీలు వెనకబడిన వర్గాల కూలీలు కూలి దండు మహాప్రదర్శనకు బహిరంగ సభకు వేలాదిగా విచ్చేస్తున్నారని అలాగే 90 సంవత్సరాలుగా గ్రామీణ కష్టజీవులకు అండగా నిలుస్తూ ఉపాధి సాగుభూములు సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం అని వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్న మన రాష్ట్రంలో గ్రామీణ ప్రజల్లో అత్యధికులు వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు. వీరిలో గిరిజనులు దళితులు మైనార్టీలు వెనుకబడిన కులాలు ఇతర పేదలు చమటూర్చే కష్టించి పనిచేసే శ్రమ దేశ సంపదకు మూలం కరువు కోరల్లో కొట్టమెట్టాడుతూ తరతరాలగా అనిసివేతకు గురవుతూ అంటరానితనం లాంటి సాంఘిక పీడన న్యాయమైన కూలి రేట్లు ఇవ్వాలని భూస్వామ్య పెత్తందారి దోపిడీల నుండి విముక్తి కోసం మనిషిని మనిషిగా చూడాలని సామాజిక న్యాయం కోసం 90 సంవత్సరాల క్రితం అమరులు పుచ్చలపల్లి సుందరయ్య గారి స్వగ్రామంలో వ్యవసాయ కూలీ సంఘం ఆవిర్భవించి తెలుగునాట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా విస్తరింపబడి జమీందారీ జాగీర్దారి విధానాల రద్దుకు భూస్వామ్య పెట్టుబడతారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం భూమికోసం భుక్తి కోసం పేద వ్యవసాయ కూలీల విముక్తి కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనేక భూ పోరాటాలు చేసి పేదలకు భూముల పంచిన చరిత్ర ఘనమైనదని ఈ పూర్వవైభంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభ రైల్వే కోడూరులో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు ఈ మహాసభల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి పారిశ్రామికవేత్తలు వ్యాపారులు వర్తకులు రైతులు ప్రజలు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పందు గోల మణి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం సాంబ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశు, పుల్లయ్య ,సలీం, వేణుగోపాల్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మొదలైన శాంతియుత సామూహిక నిరాహారదీక్ష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా రాయచోటి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తన పార్టీ కార్యాలయంలో శాంతీయుత సామూహిక నిరాహార దీక్ష మొదలైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక నియంత పై పోరాటం కోసం బాబు తో మేము సైతం అని పట్టణ టిడిపి నాయకులు అంటున్నారన్నారు. తమ ప్రియతమ నేత బయటకు వచ్చే వరకు తమ నిరసనలు ఆగవన్నారు. తమకు అడ్డుగా ఉన్న వారిపై అక్రమ కేసులు బనాయించడం, తమకు నచ్చినట్లు వ్యవస్థలను వాడుకోవడంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధహస్తుడు అన్నారు. తమకు అడ్డుగా మాట్లాడుతున్నాడని సొంత పార్టీ ఎంపి నే జైలు కు పంపిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైన్, మైన్ పై జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలన్నారు. స్కిల్ దేవలప్మెంట్ కార్పొరేషన్ సాధించిన విజయానికి గుర్తింపు పాతకాన్ని తీసుకున్న సంగతి మరిచావా జగన్మోహన్ రెడ్డి అంటూ ఏద్దేవా చేశారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రెండు లక్షల మంది శిక్షణ పొంది ఎనబై వేల మందికి పైగా ఉద్యోగాలు పొంది ఆనందంగా ఉన్నారని తెలిపారు. లోకేష్ బాబు గడిచిన నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి నిరంకుశ, ప్రజా వ్యతిరేక పాలన, చరిత్రలో ఎన్నడూ, లేని విదంగా పెరిగిన ఇందన ధరలు, ప్రస్తుత రాష్ట్ర పరిస్థితి, రాష్ట్రంపై పెరిగిన ఆర్థిక భారం, రాబోవు రోజుల్లో రాష్ట్ర భవిష్యత్తు పై ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయడాన్ని ప్రక్కదారి పట్టించుటకే ఈ అరెస్టులు చేస్తున్నారన్నారు. టిడిపి లో ఉంటూ చంద్రబాబును పొగిడిన నోర్లే ఈ రోజు విమర్శిస్తూ నైతిక విలువలను కోల్పోయారన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం, ప్రజలు అన్ని చూస్తూనే ఉన్నారు, అధికారపక్షానికి రాబోవు రోజుల్లో వారే తగిన గుణపాఠం నేర్పుతారన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మంగా నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలోని వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందటం ఎలా అనే బ్రోచర్ను ఆవిష్కరించారు.

దాతలకు ప్రశంస పత్రాలను అందజేసిన మెడికల్ సూపరింటెండెంట్

విశాలాంధ్ర -పీలేరు: మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.చంద్రశేఖర్ మరియు పీలేరు టిబి యూనిట్ వైద్యాధికారి డాక్టర్.చంద్రశేఖర్ నాయక్ ద్వారా నిక్షయ్ మిత్ర (పూర్ టిబి పేషంట్స్ కొరకు ఆరు నెలలకు సరిపడా పోషకాహార అందజేసిన దాతలు) లకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరపున ఇమనటువంటి వంటి ప్రశంస పత్రాలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ కరిముల్ల, ఆఫీస్ సూపర్ ఇంటెండెంట్ లావణ్య,సీనియర్ అసిస్టెంట్ గ్రేస్ వివేకవతి,బయో మెడికల్ ఇంజనీర్ కీర్తన, లాబ్ టెక్నిసియన్లు మల్లికార్జున, ధన లక్ష్మి మరియు రేడియో గ్రాఫిక్ టెక్‌షియన్ మ్యునిలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న అందరికీ పీలేరు టిబి యూనిట్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇంకను మరి కొందరు దాతలు ముందుకు వచ్చి టిబి పేషంట్స్ కు సహాయం చేయవలసింది గా వారు కోరారు.

పేదల ఆత్మబంధువు 'చింతల'

------ రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ------

విశాలాంధ్ర-పీలేరు:- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేద ప్రజల ఆత్మబంధువని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రవి నాయక్, జడ్పీటీసీ నిర్మల ఆనంద్, సర్పంచులు గంగులమ్మ, ముని భాస్కర్ లతో కలిసి కేక్ కట్ చేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. చింతల వారి పల్లె పంచాయతీ వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. అలాగే కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి , ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న ఆదర్శ నాయకుడు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అని కొనియాడారు. పదవిలో ఉన్నా, లేకపోయినా నిత్యం నియోజకవర్గంలో ఉంటూ ప్రజలకు కష్టసుఖాల్లో అండగా ఉండే ప్రజా ప్రతినిధి చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవి ,వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా, రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ బీసీ సెల్ కార్యదర్శి రాయుడు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఫైరోజాబేగం, నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, సత్య, చికెన్ మస్తాన్ , సైఫుల్లా, రాజేష్ , శ్రీనివాసులు,ముబారక్ , రమేష్, చంద్ర, షామీర్ భాష, అహమద్ బేగ్,చంద్ర చారి, సుధాకర్,ఆనంద్, సురేష్ కుమార్ రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

శికారి పాలెం గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చేంతవరకు

మా పోరాటం ఆగదు

- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్

విశాలాంధ్ర- రాయచోటిటౌన్/ సుండుపల్లి : శికారి పాలెం గిరిజన బిడ్డలకు అటవీ హక్కుల చట్ట ప్రకారం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలి ఇచ్చేంతవరకు మా పోరాటం ఆగదని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్, లంబాడ సంఘం జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్‌లు గిరిజనులతో కలిసి కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. సంవత్సర కాలంగా కలెక్టర్ గారికి డీఎఫ్ఓ గారికి ఎంపీ గారికి ఎమ్మెల్యే గారికి అటవీ శాఖ మినిస్టర్ గారికి అనేకసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని..పూర్వికుల కాలము నుండి సాగు చేసుకుంటున్న అటవీ భూములను గిరిజనులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వకుండా రాజంపేట డిఎఫ్ఓ వివేక్ గిరిజనుల కడుపు కొడుతున్నారని, ఉమ్మడి కడప జిల్లాలో ఉన్నప్పుడు అధికారులు ఇవ్వడానికి వీలు లేదని ఫైల్ ను రిజెక్ట్ చేశారని కాబట్టి నేను కూడా అలాగే చేస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందని.. చట్టంలో ఏదైతే ఉన్నదో అది మాత్రమే మాకు న్యాయబద్ధంగా రాజ్యాంగబద్ధంగా గిరిజనుల కు పట్టాలివ్వాలని గిరిజన నేతలు డిమాండ్ చేశారు. పూర్వికులు వేసుకున్న సమాధులు,బోరులు, బావులు, గట్లు, గుడి, అనేక రకాల ఆనవాళ్లు ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు గిరిజనులకు పట్టాలు ఇవ్వడానికి ఎందుకు వెనకబడుతున్నారో గిరిజనులకు సమాధానం చెప్పాలని నిలదీశారు.. ఇప్పటికీ గిరిజనులు గుడిసెలలోనే బ్రతకాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు బాగా పక్కా భవనాలలో ఉన్నారని ఆర్థికంగా అభివృద్ధి చెందారని కాబట్టి అటవీ భూములు ఇవ్వడానికి అవకాశం లేదని అటవీశాఖ అధికారి మాట్లాడడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే గిరిజనులు ఇంకా పూరి గుడిసెలలోనే నివసిస్తూ ఉండాలా ఇంకా అభివృద్ధికి దూరంగా బ్రతికితేనే వీళ్ళకు బాగుంటుందా అని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ గిరీష గారి హామీతో ఆందోళన విరమణ: కలెక్టర్ గిరీష మాట్లాడుతూ గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం మట్టివి హక్కుల చట్టప్రకారం భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అయితే చట్ట ప్రకారమే పనిచేస్తామని షికారు పాలెంలోని భూములు మరొక్కసారి కమిటీని వేసి.. తప్పకుండా గిరిజనులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనికి ఎల్ఈడి బల్బులు ఇచ్చిన మేడ విజయసాగర్‌రెడ్డి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : సిద్ధవటం మండలం వంతాటి పల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉన్న ఎస్సీ కాలనీ గత వారం రోజులు కిందట విజయ శేఖర్ రెడ్డి గారు ఆ కాలనీకి వెళ్లడం జరిగింది అక్కడ ఉన్న ప్రజలు ఆ గ్రామ సమస్యలను మాకు వీధి లేవని వారు చెప్పడంతో ఆయన వారికి నా సొంత నిధులతో వీధి బలుపులు చెప్పడం జరిగింది అందుకు ఈరోజు కొత్త మాధవరం లోని భోగా శంకరయ్య నివాసంలో వంతటి పల్లె ఎస్సీ కాలనీ ప్రజలకు ఆయన తన సొంత నిధులతో ఎల్ఈడి వీధి బలుపులు వారికి అందజేశారు దీనికి ఆ గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు ఆయన ధన్యవాదాలు తెలిపి మనస్ఫూర్తిగా అభినందించారు ఈ కార్యక్రమంలో కొత్త మాధవరం మాజీ గ్రామ ఉపసర్పంచ్ భోగ శంకరయ్య రాము, అంకయ్య, రామయ్య, సుబ్బయ్య, పెద్ద ఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిం చాలని ఎంఆర్ పిఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు నగిరిపాటి చంగయ్యమాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎంఆర్ పిఎస్ ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు మందా కృష్ణమాదిగ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం పక్కన నగిరిపాటి చంగయ్యమాదిగ అద్వర్యంలో రిలే నిరసన దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదికా రంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన బిజెపి పెద్దలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా వాయిదాల మీద వాయిదాలు వేస్తూ మాదిగలకు మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఓబుల వారిపల్లి మండల నాయకులు పోలి హరిబాబు మాదిగ,నాగిపోగు పెంచలయ్య మాదిగ, చిట్వేల్ మండల నాయకులు నగిరిపాటి యానాదయ్య మాదిగ,మందా సుధాకర్ మాదిగ, నాగేశ్వర్ మాదిగ, ముళ్లపల్లి నరసింహులు మాదిగ, రైల్వేకోడూరు మండల నాయకులు తాడి శిద్దయ్య మాదిగ,నగిరి మణి మాదిగ,ఓబిలి నాగేశ్వర మాదిగ, నగిరిపాటి వెంకటసుబ్బయ్య మాదిగ,పల్లెపాకల శంకరయ్య మాదిగ తదితరులు రిలే నిరసన దీక్షల్లో కూర్చున్నారు.

వైవియూలో శిక్షణ నైపుణ్యతను అందుకోవాలి : ఆచార్య చింతా సుధాకర్

విశాలాంధ్ర - వై.వి.యు : నిర్వహిస్తున్న ఉద్యోగ బాధ్యతలకు తగ్గట్టు నైపుణ్యాలు ఉన్నప్పుడే చేస్తున్న వృత్తికి న్యాయం చేయగలుగుతామని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని అసిస్టెంట్ రిజిస్ట్రార్, సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్ లకు గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జీఎస్టీ) తో కలిపి ట్యాలీ లో వృత్తిపరమైన శిక్షణ" ఉపకులపతి ఆచరి చింతా సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిపరమైన శిక్షణలో నైపుణ్యాలను ఆకలింపు చేసుకోవాలని సూచించారు. 16 రోజుల శిక్షణ కాలంలో అకౌంట్స్ ఎలా నమోదు చేయాలి, బ్యాలెన్స్ సీటు ఎలా రాయాలి , సాఫ్ట్వేర్ టూల్స్ ని ఎలా వినియోగించాలి, జీఎస్టీ ఎలా క్యాలిక్యులేట్ చేయాలి అనే అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాలన్నారు. ఫైనాన్స్ అకౌంట్స్ విభాగాలు కీలకమన్నారు. శిక్షణ మదింపు నాటికి నైపుణ్యత పొందాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ సహా ఆచార్యులు డాక్టర్ శ్రీనివాసరావు, శిక్షణా నిపుణులు డాక్టర్ రఫీక్, శిక్షణార్థులు పాల్గొన్నారు.

చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలి

ఏపీ పొల్యూషన్ కంట్రోల్ డైరెక్టర్ పాకా సురేష్

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : స్టెప్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయియువజనోత్సవాలు-2023 కమీషనర్, యువజన సర్వీసుల శాఖ, విజయవాడ జిల్లా కలెక్టర్, వై.యస్.ఆర్.జిల్లా వారి ఆదేశాల మేరకు కడప నగరం నందలి సెయింట్ జోసెప్ జూనియర్ కళాశాల నందు "జిల్లా స్థాయి యువజనోత్సవాలు- 2022, 23 బుధవారం నిర్వహించడమైనదని స్టెప్,ముఖ్య కార్యనిర్వహణాధికారి సి. సాయి గ్రేస్ తెలియజేసారు. అనంతరం స్టెప్ సి.ఇ.ఓ మాట్లాడుతూ ఈ యువజోత్సవాలు స్వామి వివేకానందుని జన్మదినం జనవరి 12ని పురస్కరించుకొని జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలలో జరుగుతాయని తెలిపారు. ఈ యువజనోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన 47వ డివిజన్, కార్పొరేటర్ ఎ.పి.స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ పాక సురేష్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఉత్సాహంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెహ్రూ యువ కేంద్ర, యువ అధికారి మణికంఠ యువతకు చదువుతో పాటుసాంస్కృ తిక కార్యక్రమాలలో కూడా పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని కొనియాడారు. కళాశాల కరస్పాండెంటు యల్. ఆరోగ్య స్వామి మాట్లాడుతూ, స్టెప్ వారు ఈ యువజనోత్సవాలు మా కళాశాల నందు నిర్వహించడం ఆనందదా యకమని ఇటివంటి కార్యక్రమాలు మరెన్నో మా కళాశాల నందు నిర్వహించాలని కోరారు.ఈ యువజనోత్స వాల ముగింపు కార్యక్రమానికి హాజరైన సెక్రటరీ, లీగల్ సర్వీసెస్ యస్. కవిత మాట్లాడుతూ యువత ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని తమలోని ప్రతిభను వెలికి తీయడానికి మంచి తరుణమని, స్వామీ వివేకానందుని ఆశయాల అడుగుజాడలలో నడిచి తమ గమ్యాన్నికి చేరుకో వడానికి మార్గం సుగమం చేసుకోవాలని కోరారు.ఈ యువజనోత్సవాలలో దాదాపు 550 మంది జిల్లా నలుమూలల నుంచి వివిధ పోటీల నందు పాల్గొనుటకు వారి పేర్లను నమోదు చేసుకున్నారు మరియు దాదాపుగా 1000 మంది వీక్షకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల సిబ్బంది, స్టెప్ క్రీడా సిబ్బంది పాల్గొన్నారు.

దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే : హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు



విశాలాంధ్ర -రాజంపేట: దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే దాగి ఉందని హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు పలుకూరి వెంకటరమణ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కొంత సమయం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక విలువలు, రక్తదానము, మానవతా విలువలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించి రక్త దాతలుగా నమోదు చేసుకోవడం జరిగింది. దేశం కోసం, సమాజం కోసం విద్యార్థులు, యువత ఏమీ చేస్తారు అనే విషయం విద్యార్థులచే మాట్లాడించి వారికి బహుమతులు అందజేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం, కామర్స్ అధ్యాపకుడు వెంకట నరసయ్య,ఫిజిక్స్ అధ్యాపకుడు రామ్మోహన్ రెడ్డి, డైరెక్టర్లు రమణయ్య, సుబ్బారావు, మనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే నిప్పులాంటి మనిషి చంద్రన్న అరెస్ట్

చంద్రన్నకు జగన్ జమానాలో కేసులే కేసులు - త్వరలో లోకేష్‌ను జైలుకు పంపడం ఖాయం

అన్నింటిని నిజాయితీపరులైన తెదేపా శ్రేణులు ఎదుర్కొంటారు

వికాస్ కన్వేలర్ వ్యాఖ్యలతోనైనా చంద్రబాబు, లోకేష్‌లపై విమర్శలు మానాలి

ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం ధ్వజం

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబులకు ప్రజల్లో పెరుగుతున్న ఆద రణ, ప్రజాబలం, ప్రభంజనంగా మారడంతో సహించలేక 14 సంవత్సరాల ముఖ్యమంత్రి, 15 సంవత్సరాల ప్రధాన ప్రతిపక్ష నేతగా పనిచేసి నిప్పులాంటిమనిషి నారా చంద్రబాబు నాయుడును అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారని, చంద్రన్నకు వస్తున్న సానుభూతి పవనాలతో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమని ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్, తెదేపా రాష్ట్ర సీనియర్ నేత రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. కడప నగరంలోని, వైయస్సార్ కడప జిల్లా కార్యాలయంలో బుధవారం సాయంత్రం రెడ్యం పాత్రికేయులతో మాట్లాడుతూ 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్కసారి కూడా కోర్టు మెట్లు ఎక్కని, నేరచరిత్ర లేని సచ్చీలుడు చంద్రబాబు నాయుడుకు జగన్ జమానాలో కేసులే కేసులని ఎద్దేవా చేశారు. వైసిపి పప్పులుడకనీయకుండా నిప్పుగా మారి దడ పుట్టిస్తూ ఎన్టీఆర్ లోని ఆవేశాన్ని, చంద్రబాబులోని చాణిక్యాన్ని పునికి పుచ్చుకొని ఢీ అంటే ఢీ అంటూ తలపడుతున్న యువ గళం రథసారధి ప్రజాబలంతో చరిత్ర సృష్టించడంతో లోకేష్ ను వైసీపీ అగ్ర నేతల మాటలతో త్వరలో జైలుకు పంపడం ఖాయమని స్పష్టమైందన్నారు. కానీ తెదేపా శ్రేణులు వీటన్నిటికీ జడిసి ఇళ్లల్లో దాక్కుంటారు అనుకుంటే అది వైసీపీ అత్యాసేనని, నీతి, నిజాయితీకి మారుపేరైన తేదేపా శ్రేణులు వైసీపీ దౌర్జన్యాలను ఎదుర్కొని పార్టీని కాపాడుకుంటారని ఆయన నొక్కి చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్ క్లీన్ ప్రాజెక్ట్ అని డిజైన్ టెక్ మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ కన్వెల్కర్ స్పష్టంగా చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి జగన్, మంత్రులు, వైసీపీ శ్రేణులంతా చంద్రబాబు, లోకేష్ బాబులు అవినీతిపరులు అనడం మొగుణ్ణి కొట్టి మెగసాల ఎక్కినట్లుందని వారు నిశితంగా విమర్శించారు. వైసీపీకి నీతి, నిజాయితీ, నిబద్ధత ఉంటే చంద్రబాబు, లోకేష్ బాబుకు తక్షణం క్షమాపణలు చెప్పాలని రెడ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జియావుద్దీన్, టిఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తిత్తల విశ్వనాథ్, తెలుగు యువత నగర అధికార ప్రతినిధి షేక్ షా, తెలుగు యువత నగర నేతలు వల్లంతేజ, షేక్ నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు విడుదల అయ్యే వరకు నిరసనలు ఆగవు

--- తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జ్ విజయమ్మ ---

విశాలాంధ్ర - అట్లూరు : తెలుగు దేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బద్వేలు పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా సమీపంలో మేము సైతం రిలే దీక్ష శిబిరాన్ని బద్వేలు మాజీశాసనసభ్యులు విజయ, వారి తనయుడు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ దీక్షా శిబిరానికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు రితీష్ కుమార్ రెడ్డి దీక్షలు చేపట్టి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు ప్రజా సంక్షేమం పట్ల ఆయన దార్శణీకతను మరోసారి గుర్తు చేసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవిం చబడతారో అక్కడ దేవతలు ఉంటారని, ఇది మన హిందూ సంప్రదాయమని, ఎప్పుడూ ఎవ్వరినీ ఒక్క మాటైనా అనని నారా లోకేష్ గారి కన్నీటికి కారణమైన ఈ ప్రభుత్వం అంతకు రెండింతలు అనుభవిస్తుందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు జహంగీర్ బాష, రుషీకేశ, వెంగల్ రెడ్డి, రాంబాబు, ఝాన్సీ, రమణ, పి.మల్లికార్జున రెడ్డి, యానాది రెడ్డి, నరసింహ నాయుడు, తెదేపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

బాబుతో నేను పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను అనే పోస్టర్ ను టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి బుధవారం విజయవాడలోని పార్టీ ఆఫీసులో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం భవిష్య త్తు కోసం ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అన్నారు. మచ్చలేని చంద్రుడు మా నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. అధికారంలో ఉండి ఎటువంటి ఎన్ని కేసులు పెట్టిన మా నాయకుడు కడిగిన ముత్యంలో బయటికి వస్తాడు తప్ప ఎటువంటి తప్పు చేయని నాయకుడు మా చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో వైసీపీ నాయకులు సమావేశం

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నందు కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జిలతో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ బాషా, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు టిటిడి బోర్డు మెంబర్ మాసీమ బాబు, ఈ సమావేశంలో జె సి ఎస్ కన్వీనర్లు, క్లస్టర్ ప్రెసిడెంట్లు,, కార్పొరేటర్లు,డివిజన్ ఇంచార్జిలు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

కమిటీలదే పూర్తి బాధ్యత - ఎస్సై వెంకటశివకుమార్

విశాలాంధ్ర-గాలివీడు: వినాయక చవితి పర్వదినం సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్సై వెంకటశివకుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఏర్పాటులో భాగంగా మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు పోలీసుల అనుమతులు తప్పనిసరి అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విగ్రహాల ఏర్పాటు, నిమర్జనం వేడుకలు నిర్వహణకు పూర్తిగా ఉత్సవ కమిటీలు బాధ్యతలు వహించాల్సి ఉంటుందన్నారు.విగ్రహ ఏర్పాటుకు బలవంతపు వసూళ్ళు, డీజే, రంగులు చల్లడం నిషిద్ధం అన్నారు. మైక్ సెట్ కు ఉన్నతాధికారుల నుండి అనుమతి తీసుకోవాలన్నారు. మట్టి విగ్రహాలు ఏర్పాటు చెయ్యడంతో పాటు ఆయా గ్రామాల చెరువు,కుంటల్లో నిమర్జనం చేసుకోవాలన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి: సిఐ

విశాలాంధ్ర -పీలేరు : వినాయక పండుగను పురస్కరించుకొని పట్టణములో ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక సిఐ సర్కిల్ కార్యాలయంలో మాట్లాడుతూ వినాయక వినాయక నిమజ్జనం కమిటీ సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయిస్తే గ్రామపంచాయతీ అనుమతి ప్రైవేట్ స్థలంలో అయితే యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అనుమతి పత్రాన్ని పోలీసు వారికి పర్మిషన్ లెటర్ తో పాటు జత చేసి ఇవ్వాలన్నారు. వినాయక మండపాలు రోడ్డుకు అడ్డంగా ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ కోసం అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మైక్ ఏర్పాటు చేయదలచిన వారు రాయచోటి డి.ఎస్.పి అనుమతి ఉండాలన్నారు. వినాయక చవితి మండపాల వద్ద రెచ్చగొట్టే పాటలు మాటలు ఉపయోగించరాదని ఆయన వ్యాఖ్యానిం చారు. రాత్రి 9 గంటల తర్వాత మైక్ శబ్దం రాకూడదన్నారు. మసీదులలో ప్రార్థనలు జరిగే సమయంలో మైక్ శబ్దం రాకూడదన్నారు.నిమజ్జనం తేదీ రూట్ మ్యాప్ వివరాలు పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని కోరారు.నిమజ్జనానికి ఉపయోగించే వాహనానికి పర్మిట్,పొల్యూషన్, ఫిట్నెస్,ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు డ్రైవింగ్ లైసెన్స్ లు తప్పనిసరిగా ఉండాలన్నారు. నిమజ్జనం రోజు వాహనం పేరిట చిన్నపిల్లలు ఉండరాదని ఆయన కోరారు. వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవడానికి ప్రజల్లో చైతన్యం తీసుకొని రావాలని ఆయన కోరారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పీలేరు పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ శాంతియుతంగా ఈ పండగను జరుపుకోవాలని పీలేరు ప్రజలకు నిమజ్జన ఉత్సవ కమిటీ సభ్యులకు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక కేంద్రాల నిర్వాహకులు ఆయన పాల్గొన్నారు.